విషయసూచిక — అంతర్వాణి. సంపుటము - 3
సంచిక - 5

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

పుటము 3.] రాజమహేంద్రవరము: విజయసంవత్సర కార్తిక మాసము. [సంచిక ౫.

గ్రంథవిమర్శనము.

శబ్దార్థచంద్రిక— అను అకారాది నిఘంటువు నెల్లూరు రాజకీయ బోధనా
స పాఠశాలా ప్రధానోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ మహాకాళి సుబ్బారాయఁడు
చే కూర్పఁబడినది. ఈ తెలుఁగు నిఘంటువు ఇంచుమించుగా నాంధ్ర దీపికను
లియుండును. అయినను దీనియందుండు పదములలో తత్సమములేవో తద్భవము
లో దేశ్యములేవో గ్రామ్యములేవో వివరింపఁబడి యుండలేదు. ఇది బాలుర
కై యుద్దేశింపఁబడినది కాన వారికి తత్సమాదులును లింగాదులును తెలియుట
నావశ్యకమని గ్రంథకర్తగారభిప్రాయపడుచున్నారు. సులభ పదముల కర్థములు
నపదములతో వ్రాయుట మంచిది కాదనియెంచి యందఱికిని తెలిసి వాడుకలో
న్న సులభపదముల నిందు విడిచిపెట్టితిమని గ్రంథకర్తగారే వ్రాసి యున్నారు.
కరికి సులభముగా కనఁబడెడి పదమింకొకరికి సులభముగా కనఁబడక పోవచ్చును
నుకను, ఒక దేశమునందు తేలికగాతోఁచు మాట యింకొకదేశమున నట్లు
ఁచక పోవచ్చునుగనుకను, ఈ నిఘంటువునం దట్టిమాటలు విడువకుండుటయే
యుచితముగా నుండునని మేము తలఁచుచున్నాము. ఇఁకఁ గఠిన పదములన్ననో
యనివార్యముగా ననేకములు విడిచిపెట్టఁబడ వలసినవే. తెలుఁగు పుస్తకములందుఁ
నఁబడెడు కఠిన పదములు పెక్కులు శబ్దరత్నాకరమంతటి పెద్దనిఘంటువు నందే
లఁబడి యున్నప్పుడు కేవల బాలురకై యుద్దేశింపఁబడిన యీ చిన్న నిఘంటువు
దవి విడువఁబడుట గొప్ప లోపముగా పరిగణింపఁ దగినదికాదు. శబ్దరత్నాకర
ను కొనలేని విద్యార్థులకీ శబ్దార్థచంద్రిక యుపయుక్తమనుటకు సందేహము లేదు.
దు దాదాపు పండ్రెండువేల మాటలున్నవి. డిమ్మీ యెనిమిదిపుటల పరిమాణమున
ంచి కాగితములమీఁద మంచి యక్షరములతో నీనిఘంటువు ముద్రింపఁ బడినది.

౨౩౯ పుటలుగల యీపుస్తకమునకు రూపాయిమాత్రమే వెలపెట్టఁబ
కావలసినవారు గ్రంథకర్తగారికి నెల్లూరుకు వ్రాసి పుస్తకము తెప్పించుకోవచ్చును.

చంపు విరాటపర్వము.— ఈ చిన్నపుస్తకము అనంతభట్ట కృత
సంస్కృతచంపు భారతములోని షష్ఠసప్తమస్తబకముల ననుసరించి శ్రీ వేంక
సంస్థానాధిపతుల తమ్ములయిన శ్రీ వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్రులవారి ప్రేరణ
"తదాస్థాన కవీంద్రుండు నుభయభాషా భూషణుండు" నగు మహారాజశ్రీ
రాజు శేషాద్రిరాజుగారిచే పద్యగద్యాత్మకముగా తెనిఁగింపఁబడినది. ఈకవి
భాంతమునందు తన్నుఁగూర్చి యీ విధముగా వ్రాసికొనియున్నాఁడు—

ఉ॥ సద్రమణీయకీర్తి గుణసాంద్రుఁడు ముద్దుల కృష్ణయాచసం
పద్రమణీంద్రుఁ డాజ్ఞయిడి మన్ననసేయఁగ దుష్కవీంద్ర గ
ర్వాద్రుమవహ్ని సద్బిరుదరాజ కులాంబుధి జాతుఁడైన శే
షాద్రి రచించె నీకృతి మహాకవులార కృపన్ గ్రహింపుఁడీ.

ఈపుస్తకము తిక్కన కృతమైన విరాటపర్వముతో నేవిషయమునను సరిరాక పో
నను, కవి కిదియే గ్రంథరచన కారంభమగుటచేత నుత్తముమీఁద గ్రంథము చక్క
నున్నదనియే చెప్పవచ్చును. ఇందలి కథ భారతమునందువలె విపులముగా లేక మి
సంక్షిప్తముగానున్నది. పుస్తక మంతయుఁ జేరి నూటతొంబదిరెండు గద్య పద్యము
కలదిగానున్నది. కీచకుఁడు ద్రౌపదిని వర్ణించిన భాగమునందును మఱికొన్నిచోట్ల
కొన్ని మంచి కల్పనలు గలవు. కవిత్వ మంత ప్రౌఢముగా నుండకపోయినను మృ
వుగానున్నది. స్వకపోల కల్పితములయిన గ్రంథములందువలె భాషాంతరీకరణమున
కవియొక్క సామర్థ్యము తేటపడుట కంతయవకాశముండదు. కవియొక్క రచన
తెలుపుటకై గ్రంథమునుండి రెండు పద్యముల నిందుదాహరించుచున్నాము—

ఉ॥ వాసవికల్గుమున్న యలిభావము వేఱొకకాంతఁగాన్కఁగాఁ
జేసెను ధర్మసూతికిని జేడియ నెక్కటెఁగూర్చి యిప్పుడు
ద్యానిరతరీత నాకిఁక సపత్నిగనుంగును లాఁతిదానినం
చీగుణయాజ్ఞసేనికి యతీశుఁ బతింగనఁగల్గె శంకయున్.

ఉ॥ మాలిని నీదుపేరు కచమండలి నేలొకొ సార్థకత్వమున్
లీలవహింపదయ్యెను భళీ తెలిసెన్ నిజమైన నీదు శే
శాలిని దద్విలోమ నిఖిలాక్షర సంజనితార్థమెప్పుడున్
మేలగు మండనంబగుచు మించెదుఁగావున నో తలోదరీ.

వి వి ధ వి ష య ము లు .

శ్రీ

THE MADRAS CHRISTIAN COLLEGE GIRVANA VANI SANJIVANI.

SONG IN HONOUR OF THE HON. & REV. DR. MILLER.

విజయతామ్ మిలర్ । విజయతామ్ మిలర్ ।
రేవరెండ్ మిలర్ । ప్రిన్సిపాలాఖ్ । క్రిస్టియన్ కాలేజ్ ।
ఎమ్. ఏ. ఎలెల్డి । ఆనరేబిల్ । సి. ఐ. ఈ. తథా ॥

భారతీ వరా । భారతీ వరా ।
భారతీవయస్యవపు ర్భారతీవయః ।
యస్య దృశా కావ్యగురూ । రాగురుస్స్వయమ్. ॥విజయతామ్.
అమరధేనుజమ్ । అమరధేనుజమ్ ।
యద్ధృదమరధేనుజమిహ । దధిభవం నవమ్ ॥
కల్పవిటపపల్లవో౽పి । యత్కరోధుగ్జమ్ ॥విజయతామ్.
బుధ్యతేహి రారా । బుధ్యతేహి రారా ।
బుధ్యతేహి శిష్యహితం । కర్తుమేవయః ।
సుప్తిమేతి తత్ప్రబుధ్య । కర్తుమేవయః ॥విజయతామ్.
శిష్య మండలీ । శిష్య మండలీ ।
శిష్యమండలీ విశిష్య । సర్వ దేశజా ।
ధ్యాయతిస్మ । గాయతిస్మ । యంగురుంసదా ॥విజయతామ్.

ANTHEM IN HONOUR OF THE EMPRESS VICTORIA.

జయతి జయా । విక్టోరియా । చక్రవర్తినీ ॥

రక్షతియా । భువిసదయా । పంచమాంశకమ్ ॥—జయతి.
నాస్తమితా । యద్భువితా । బింబభాస్కరా ॥—జయతి.

శాస్త్రిముఖాః । ద్వ్యర్థశతం । భారతాస్యమాః॥—జయతి.
పుత్రవతీ । పౌత్ర వృతా । యాప్రహారిణీ॥—జయతి.

Composed by
VEDAM VENKATARAYA SASTRY,
Head Sanskrit Pundit, Christian College
AND
The President of **THE GIRVANA VANI SANJIVANI**

అయ్యా. ౧౨ నవంబరు ౧౮౯౩.

మీ చింతామణి సంచిక యొకటి సాంగముగాఁ జూడఁగా నా మనస్సున విధమైన ఆనందము జనించినది. దాని ఫలమీక్రింది పద్యరూపమైనది. దీనిని చిం మణియందు ప్రకటింపవలయు.

మ॥ సుకవీంద్రప్రతిపద్య హృద్యరస సంస్తోమంబు దానేర్చి కా
వ్యకళాకార నవామృతగ్రథిత రేఖాసత్కవీందూదయ
ప్రకటంబు న్నొనరించి యాంధ్రవచనగ్రంథ ప్రతిష్ఠాపనా
త్సుకుఁడౌ న్యాపతిసుబ్బరావు యశమొందుఁ గంధిగంభీరుఁడై॥

మ॥ కవితాకన్యక కృష్ణరాయమహితక్ష్మాపాలకానంతరం
బవనంబించుకలేక వర్షశతమున్యాసక్త మార్గంబునన్
గళలన్ గొందఱినాశ్రయించి జననక్ష్మామండలంబొందె
వివిధప్రాకృత సంస్కృతాంధ్రకవితా విద్యావిలాసంబునన్.

అహా! ఈ పత్రిక ఆచంద్రార్కస్థాయిగా వర్ధిల్లుగాక!

వే॥ కుప్పుసామయ్య. చెన్నపురి.

Call on a Business man during Business hours o Business only. Transact your Business. Go about you Business, and leave him to do his Business.

క॥ పనిగల మనుజుని చెంతకుఁ
బనిమీఁదనె పొమ్ము వానిపనివేళను; నీ
పనిదీరినన్ వెడలుము నీ
పనికై మరివదలుమతని పనికై యతనిన్.—వ॥ జ॥
